ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..



## మస్కిటో కాయిల్స్‌తో వ్యాధులు..

దోమ కాటు ఎవరికైనా సరే చికాకుతో పాటు జబ్బులను కూడా కొని తెస్తుంది. ఇంట్లో దోమలు ఉంటే, అప్పుడు నిద్ర పట్టదు, మలేరియా సహా వ్యాధుల ప్రమాదం కూడా పెరుగుతుంది. గత కొద్ది రోజులుగా డెంగ్యూ కేసులు వేగంగా పెరుగుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ప్రజలు దోమల నివారణకు పలు చర్యలు తీసుకుంటున్నారు. దోమల వల్ల డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు వస్తాయి. ఈ రోజుల్లో కాయిల్స్, ఇతర దోమల లిక్విడ్ రీఫిల్స్ కూడా దోమలపై అంతగా పనిచేయడం లేదు. ఈ పద్ధతులు కొంతసేపు మాత్రమే ఉపశమనం కలిగిస్తాయి. వాటి ప్రభావం తగ్గిన వెంటనే, దోమలు కుట్టడం ప్రారంభిస్తాయి. అటువంటి పరిస్థితిలో, మీరు దోమల బాధను వదిలించుకోవడానికి సమర్థవంతమైన ఇంటి నివారణలను అనుసరించవచ్చు. మీకు ప్రశాంతమైన నిద్రను అందించగల దోమలను తరిమికొట్టడానికి అనేక సహజమైన అంశాలు ఉన్నాయి.

**కర్పూరం:** రాత్రిపూట దోమలు మిమ్మల్ని ఇబ్బంది పెట్టినట్లయితే , మీరు కాయిల్స్ లేదా ఇతర రసాయన వస్తువులను ఉపయోగించకూడదనుకుంటే, మీరు కర్పూరాన్ని ఉపయోగించవచ్చు. గదిలో కర్పూరాన్ని కాల్చండి , సుమారు 15-20 నిమిషాలు వదిలివేయండి. దీంతో దోమలు వెంటనే పారిపోతాయి. వేపనూనె-:దోమలను తరిమికొట్టడానికి వేపనూనెను ఉపయోగిస్తారు. దీని కోసం వేప , కొబ్బరి నూనెను సమాన పరిమాణంలో కలపండి. ఇప్పుడు ఈ నూనెను మీ శరీరానికి బాగా రాయండి. దీని వల్ల దాదాపు ఎనిమిది గంటల పాటు దోమలు మీ దగ్గర సంచరించవు.

**యూకలిప్టస్ నూనె:** పగటిపూట కూడా దోమలు మిమ్మల్ని కుట్టినట్లయితే, మీరు యూకలిప్టస్ నూనెను ఉపయోగించవచ్చు. ఈ రెసిపీని స్వీకరించడానికి, యూకలిప్టస్ నూనెలో సమాన పరిమాణంలో నిమ్మకాయను కలపండి. ఇప్పుడు ఈ నూనెను శరీరానికి రాయండి. దాని ఘాటైన వాసన కారణంగా దోమలు మీ చుట్టూ తిరగవు. వెల్లుల్లి:దోమలు ఇంట్లోకి రాకుండా వెల్లుల్లిని వాడండి. వెల్లుల్లి వాసనకు దోమలు పారిపోతాయి. దీని కోసం వెల్లుల్లిని మెత్తగా నూరి నీటిలో వేసి మరిగించాలి. ఇప్పుడు ఈ నీటిని ఇంట్లోని ప్రతి మూలలో చల్లండి. దీంతో బయటి నుంచి దోమలు ఇంట్లోకి రావు. లావెండర్: దోమలను తరిమికొట్టడానికి మరొక ఇంటి నివారణ లావెండర్. దీని సువాసన చాలా బలంగా ఉంటుంది, దీని కారణంగా దోమలు చుట్టుముట్టవు , మిమ్మల్ని కుట్టవు. మీరు ఇంట్లో లావెండర్ రూమ్ ఫ్రెషనర్‌ను కూడా ఉంచవచ్చు.



## వాపులని తగ్గించే ఆహారాలు ఇవే?

చాలా మంది కూడా కీళ్ల నొప్పులు, కీళ్ల వాపులు, నడిచేటప్పుడు కీళ్ల నుండి శబ్దం రావడం వంటి ఎన్నో రకాల కీళ్ల సంబంధిత సమస్యలతో ఎంతగానో బాధపడుతున్నారు.ఈ రోజుల్లో వయసుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరు ఈ సమస్యతో బాగా బాధపడుతున్నారు. పూర్వకాలంలో వయసు పైబడిన వారిలో మాత్రమే వచ్చే ఈ నొప్పులు నేడు ప్రతి ఒక్కరిలో వస్తున్నాయి. అయితే చాలా మంది ఈ సమస్యల నుండి బయటపడడానికి చాలా ప్రయత్నాలు చేస్తూ ఉంటారు. అయితే ఎటువంటి దుష్ప్రభావాలు లేకుండా ఈ ఆహారాలను ప్రతిరోజూ తినడం వల్ల మనం చాలా సులభంగా కీళ్ల సమస్యల నుండి బయటపడవచ్చు.కీళ్ల నొప్పులను, వాపులను తగ్గించడంలో కాళోంజి విత్తనాలు బాగా ఉపయోగపడతాయి. వీటిని తినడం వల్ల చాలా రకాల అనారోగ్య సమస్యలను దూరం చేసుకోవచ్చు. శరీరం ఆరోగ్యవంతంగా తయారవుతుంది. వీటిని తీసుకోవడం వల్ల గౌట్ ఇంకా ఆర్థరైటిస్ వంటి సమస్యలు కూడా తగ్గుతాయి. ఇంకా అంతేకాకుండా షుగర్ ను అదుపులో ఉంచడంలో అలాగే వృద్ధాప్య ఛాయలు మన దరి చేరకుండా చేయడంలో, గుండె ఆరోగ్యాన్ని కాపాడడంలో, జ్ఞాపకశక్తిని పెంచడంలో, కంటి చూపును మెరుగుపరచడంలో ఇంకా జుట్టును ఒత్తుగా పెంచడంలో కూడా కాళోంజి విత్తనాలు బాగా సహాయపడతాయి. వీటిని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల అధిక బరువు సమస్య నుండి చాలా ఈజీగా బయటపడవచ్చు. అలాగే వీటిని తీసుకోవడం వల్ల రక్తనాళాల్లో పేరుకుపోయిన అడ్డంకులు కూడా సులభంగా తొలగిపోతాయి.ఇంకా అలాగే తెల్ల నువ్వులు..వీటిలో ఐరన్, క్యాల్షియం, మెగ్నీషియం ఇంకా ఫైబర్ వంటి పోషకాలు చాలా ఉన్నాయి. ఇవి ఎముకలను ధృడంగా ఉంచడంలో, కీళ్ల నొప్పులను ఇంకా వాపులను తగ్గించడంలో ఎంతో సహాయపడతాయి. నువ్వులను ప్రతిరోజూ తీసుకోవడం వల్ల క్యాల్షియం లోపం అనేది తలెత్తకుండా ఉంటుంది. అలాగే అవిసె గింజలు. వీటిలో పోషకాలు చాలా ఎక్కువ ఉంటాయి. గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో, ఎముకలను ధృడంగా మార్చడంలో, కంటి చూపును మెరుగుపరచడంలో, చర్మం ఇంకా జుట్టును సంరక్షించడంలో ఇలా అనేక రకాలుగా అవిసె గింజలు బాగా ఉపయోగపడతాయి.



# ప్రెగ్నెన్సీలో కాకరకాయ తినొచ్చా..?

గర్భధారణ సమయంలో కాకర కాయ తింటున్నారా.. అయితే ఇది మీరు చదవి తీరాల్సిందే.. గర్భధారణ సమయంలో ఏది తినాలి, ఏది తినకూడదు అనే దాని గురించి ప్రతి ఒక్కరికి వారి స్వంత అభిప్రాయాలు. పద్ధతులు ఉంటాయి. కాకరకాయ వినియోగంపై ఇలాంటి అనేక సందేహాలు, ప్రశ్నలు ఉన్నాయి. ప్రెగ్నెన్సీ సమయంలో కాకర కాయ తినడం సురక్షితం కాదని చాలా మంది నమ్ముతారు.అయితే కొందరు మాత్రం పచ్చిమిర్చి తీసుకోవడం ఆరోగ్యకరమని భావిస్తారు. కాకర కాయ ఒక మధ్య తరహా కూరగాయలు, ఇది చేదు రుచిని కలిగి ఉంటుంది. ఇది అనేక పోషకాలు , ఖనిజాలతో సమృద్ధిగా ఉంటుంది , ఆరోగ్యకరమైనదిగా పరిగణించబడుతుంది. సాధారణంగా సురక్షితమైనదిగా భావించే అనేక కూరగాయలు గర్భధారణ సమయంలో ప్రమాదాన్ని కలిగిస్తాయి. కాకర కాయ తినడం వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నా, కొన్ని నష్టాలు కూడా ఉన్నాయి.

తక్కువ పరిమాణంలో తినండి:కాకర అనేక వ్యాధులకు ఉపయోగపడే ఒక ఆరోగ్యకరమైన కూరగాయ. అయితే గర్భధారణ సమయంలో కాకరకాయ తీసుకోవడం సురక్షితం కాదు. అలర్జీ లేదా సెన్సిటివిటీ ఉన్న మహిళలు దీనిని తినకూడదు. సాధారణ గర్భధారణలో కాకర కాయను కొద్దిగా తీసుకోవచ్చు. అది కూడా వైద్యుల సలహా మేరకు మాత్రమే తీసుకోవాలి. విషపూరిత రసాయనాలు:కాకరకాయలో రెసిన్, క్వినైన్, గ్లైకోసైడ్ భాగాలు ఉంటాయి. ఇవి శరీరంలో విషాన్ని పెంచే కొన్ని పదార్థాలు. ఇది కడుపు నొప్పి, వాంతులు, ఎరుపు దద్దుర్లు కలిగిస్తుంది. కడుపు సమస్యలు: కాకరకాయను ఎక్కువగా తీసుకోవడం వల్ల విరేచనాలు, కడుపులో తిమ్మిర్లు మరియు విరేచనాలు వంటి కడుపు సమస్యలు వస్తాయి. సెన్సివిటీ: కాకర విత్తనాలలో విషపదార్థం ఉంటుంది, ఇది ఫెవిజం వంటి సెన్సిటివిటీని కలిగిస్తుంది. ప్రీ-టర్మ్ లేబర్: కాకర కాయ గర్భాశయానికి సంబంధించిన సమస్యలను కూడా కలిగిస్తుంది. ఇది ప్రీ-టర్మ్ లేబర్ సమస్యకు కారణం కావచ్చు. ప్రెగ్నెన్సీ సమయంలో కాకరకాయను తక్కువ పరిమాణంలో తీసుకోవచ్చు, అయితే దీనికి అలెర్జీ ఉన్న మహిళలు చేదుకు దూరంగా ఉండాలి. వైద్యుల సలహా మేరకు మాత్రమే దీన్ని తినండి.

### పేపర్ కప్పులో టీ తాగుతున్నారా?

పొద్దున్నే టీ వంట్లోకి పోనిది చాలామమంది బెడ్ పైనుంచి పైకి లేవరు. పొద్దున్నే లేవడంతోనే చాలామందికి టీ ఉండాల్సిందే. టీ తాగకుండా ఏ పని చేయరు.అంతలా చాలామంది టీకి ఎడిక్ట్ అయి ఉంటారు. ఇక టిఫిన్ చేయగానే మళ్లీ టీ, సాయంత్రం మరో కప్పు టీ ఎక్కువమంది తాగుతూ ఉంటారు. ఇక రోజుకు ఐదు, ఆరు కప్పులు లేదా అంతకంటే ఎక్కువ సార్లు టీ తాగే చాలామందిని మనం చూస్తూ ఉంటాం. ఇంట్లో అయితే గాజు లేదా స్టీల్ గ్లాసులో టీ తాగుతాం. అదే బయట తాగేటప్పుడు ప్లాస్టిక్ లేదా పేపర్ కప్పులో టీ ఇస్తూ ఉంటారు. అయితే అలా పేపర్ లేదా ప్లాస్టిక్ కప్పులో టీ తాగడం మంచిది కాదని వైద్య నిపుణులు చెబుతున్నారు. ప్లాస్టిక్ కప్పులో వేడిగా ఉండే టీ తాగడం వల్ల ప్లాస్టిక్ వేడికి కరిగిపోయి కెమికల్స్ టీలో కలుస్తాయి. ఈ కెమికల్ శరీరంలోకి వెళ్లడం వల్ల ఆరోగ్యానికి హాని జరుగుతుంది. ఈ కెమికల్స్ వల్ల డయేరియా వచ్చే అవకాశం ఉంటుంది. ఇక కిడ్నీలు చెడిపోయే ప్రమాదం ఉంటుందని, ప్లాస్టిక్‌లో ఉండే కెమికల్స్ కిడ్నీపై నేరుగా ప్రభావం చూపుతాయని అంటున్నారు.



# ఎక్కువసేపు కూర్చుంటే అంత డేంజరా?



సాధారణంగా సాఫ్ట్ వేర్ జాబ్ చేసే వాళ్ళు గంటలు తరబడి కూర్చుని ఉంటారు. అలాగే ఇంట్లో సీరియల్స్,మూవీస్ చూస్తూ కాలక్షేపం చేసే చాలామంది టీవీల తరబడి మొబైల్ చూస్తూ గంటల తరబడి ఒకే చోట కూర్చుంటూ ఉంటారు.కొంతమంది అలాగే మాట్లాడుతూ మాట్లాడుతూ గంటలు తరబడి ఒకే ప్రదేశంలో కూర్చుని మాట్లాడుతూ ఉంటారు. అయితే అలా ఎక్కువ సేపు కూర్చొని ఉండటం ఆరోగ్యానికి అంత మంచిది కాదు. చాలా సేపు సమయం కూర్చొని ఉండటం వల్ల శరీరంలో కదలికలు తగ్గి అది శరీరానికి విపరీతమైన పరిణామాలను తీసుకొస్తుంది. కొంతమంది అటు ఇటు కూడా కదలకుండా ఎలా కూర్చున్న వాళ్లు అలాగే స్ట్రక్ అయిపోతూ ఉంటారు. గంటల తరబడి కూర్చుని ఉండడం వల్ల గుండె సంబంధిత వ్యాధులు మధుమేహం వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. ఇటీవల కాలంలో గుండెపోటు మరణాలు ఎక్కువగా కలకలం సృష్టిస్తున్నాయి. ఎక్కువసేపు కూర్చొని ఉండడం వల్ల గుండె, రక్తనాళ వ్యాధులు, గుండె పోటు, మెదడు స్ట్రోక్స్, సిర రక్తం గడ్డకట్టడం, క్యాన్సర్ వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. కాబట్టి తక్కువ సమయం కూర్చుని పని చేసి ఎక్కువ సమయం నడవడం వల్ల ఈ సమస్య నుంచి బయట పడవచ్చు. అలాగే ఎక్కువ సమయం కూర్చుంటే ఇది బ్లడ్ గ్లూకోజ్ , బ్లడ్ ఫ్లాట్స్, బ్లడ్ ప్రెజర్ శరీర బరువు, పొత్తికడుపులోని కొవ్వును పెంచుతుంది. శరీరక శ్రమ కండరాల బలాన్ని పెంచుతుంది అదే రోజంతా కూర్చుని గడిపేవారిలో కండరాల నష్టాన్ని తీసుకువస్తుంది. అంటే కాల్షియంను తగ్గిస్తుంది. ఇది మలబద్ధకాన్ని పెంచుతుంది. పెద్ద పేగు క్యాన్సర్ కు దారి తీస్తుంది. రక్తనాళాలు దెబ్బతింటాయి. నిదానమైన రక్త ప్రసరణ వల్ల రక్తం గడ్డకట్టే అవకాశాలు కూడా ఎక్కవగా ఉన్నాయి.కాళ్లు, పెల్విస్ లోతైన సిరలలో రక్తం నిదానమైన ప్రవాహం వల్ల గడ్డకట్టడతుంది, ఇది స్థానభ్రంశం చెందుతుంది అలాగే ఊపిరితిత్తులకు వరకూ పోవచ్చు, దీని వలన పల్మనరీ ఎంబోలిజంలో ప్రమాదకరమైన పరిస్థితి ఏర్పడుతుంది. కాబట్టి ఎక్కువ సేపు అలాగే కూర్చోకుండా అరగంటకు ఒకసారి అలా పది నిమిషాల పాటు తిరిగి మళ్ళీ కూర్చోవడం చాలా మంచిది.

